# చెడ్డవాడు

"యతిరావతి"

నన్ను చెడ్డవాడంటా రందరూ అలా ఎందుకంటారో నాకు తెలియదు నాకు లక్ష్యంలేదుకూడా

నా దృష్టిలో మంచీ చెడ్డా అనేవి అర్థంలేని మాటలు నాది అవకాశమున్నప్పుడల్లా మాట్లాడే స్వభావం ఎవరికి కష్టంగా ఉన్నా నా అభిప్రాయం స్పష్టంగా చెప్పందే ఉండలేను నా మిత్రులలోని కుళ్ళు బయటపెట్టడానికి జంకను అందుచేత వాళ్ళు నన్ను చెడ్డవాడు అంటారు

నాకు తెలియని విషయం ప్రొఫెసర్లని విసిగించి మరీ అడిగి తెలుసుకుంటాను వారిలో కొందరి చికాకు స్వభావాల్నీ మరికొన్ని లోపాల్నీ కాలేజీ డిబేటింగులో యిమిడ్చి బహిరంగపరచడంచేత నన్ను చెడ్డవాడంటారు

మాతో చదివే లేడీ స్టూడెంట్లు నన్ను దుర్మార్గుడంటారు ఎందుచేతనంటే నాకు వీలయినపుడల్లా వారివైపు చూస్తాను అందమయిన వాళ్ళని మీరు అందంగా ఉంటారని వాళ్ళతో చెప్తాను ఒకసారి ఒక లేడీ స్టూడెంటు నావేపు చూచి నవ్వింది నేను క్లాసు విడిచిపెట్టాక ఆమెను ఆఁ నన్ను ప్రేమిస్తున్నారా? అని అడిగాను అక్కడ వాళ్ళు నన్నూ ఆ పిల్లనీ హేళనచేశారు ఆమె తిన్నగా వెళ్ళి ప్రిన్సిపాలుతో చెప్పింది ప్రిన్సిపాలు నన్ను చీవాట్లు పెట్టారు అప్పటినుండీ నేను చెడ్డవాడన్న పేరు మరీ వృద్ధిపొందింది

మా వీధిలోవాళ్ళంతా నన్ను పోకిరీవాడు అంటారు ఎందుచేతనంటే నేను వాళ్ళ అందమయిన పిల్లలవైపు చూస్తాను వీధిలోంచి వాళ్ళు వెళ్తూంటే అంతేకాదు అందరి మోసాలూ బయటపెడుతూ వుంటాను

మా యింటగల ఆయనకూడా నన్ను చెడ్డవాడు అంటాడు ఎందుచేతనంటే అతడు ఒక కాపు పిల్లని మోహించి పెళ్ళిచేసుకోడానికి ధైర్యంచాలక ఆమెతో అవినీతికరమైన సంబంధంకలిగి సంఘాన్ని యెదిరించే శక్తిలేక కుళ్ళుబ్రతుకు బ్రతుకుతూన్న విషయం నేను ఆయన మొగంమీదనే హేళనచేస్తానని

మా అమ్మా నాన్నా నేనంటే గారాబంగాబట్టి నేనెంత చెడ్డవాణ్ణయినా నన్నేమీ అనరు

ఎవరు నన్ను చెడ్డవాడు అన్నా నేనుమాత్రం లెక్క చేయక నాకు మంచిదనితోచిన పనులు చేస్తున్నాను

మా యింటగల ఆయన పెళ్ళిచేసుకున్నాడు రత్నం ఆమె పేరు నిజానికి రత్నంలాంటి పిల్ల కాని అతడు ఆమె అందంకోసం పెళ్ళిచేసుకోలేదు లోకం అనే మాటలను సహించలేక ఆ అపవాదును పోగొట్టుకోడానికి ఒక హంగుక్రింద చేసుకున్నాడు

ఒకనాడు బీచినుండి నేను తిరిగివచ్చేసరికి నేను చదువుకునే బల్లమీద ఒక ఉత్తరం కనుపించింది దాన్ని తీసి చదివాను

ధీరుడా! నమస్తే!

నేను మీ యింటగల ఆయన పెళ్ళాన్ని రత్నాన్ని మీ స్వభావం నా స్వభావం ఒకటే మీకున్న ధైర్యం నాకు లేకపోవడంచేత తల్లిదండ్రుల్ని యెదిరించక నాకిష్టం లేకపోయినా ఈ పెళ్ళిచేసుకున్నాను నా భర్త మరియొక స్త్రీతో అవినీతికరమైన సంబంధంకలిగి ఉన్నాడన్న సంగతి మీకు తెలిసినదే అనుకుంటాను (ఆయన మొదటి రోజుల్లో నన్ను తాకడం మానేశారు ఈమధ్య నాతో సరసం మొదలుపెట్టారు కాని నేను మిమ్మల్ని చూచిన దగ్గర్నుంచీ నాకు ధైర్యంవస్తోంది అందుచేత ఆయన్ని యెదిరించగలిగాను ఆ రెండో అమ్మాయి సంపర్కం వదిలేవరకూ నన్ను తాకడానికి వీల్లేదన్నాను ఆమెను వదలడం అసంభవం అన్నారు అయితే నన్ను వదిలెయ్యమన్నాను కాని అది ఆయన గౌరవానికి భంగం అట!

కాని నాకూ కోర్కెలున్నాయి మీరంటే నాకు అనం

దం మీ కిష్టమయితే రేపు సాయంకాలం మీ చదువుల గదికీ మా వీధి గదికీ మధ్య తలుపులు తీస్తాను రండి

ఇట్లు
'రత్నం'

ఆమె నిర్మొగమాటానికి ఆశ్చర్యపడ్డాను మరునాడు నిర్ణయంప్రకారం వాళ్ళ వీధిగదిలో ప్రవేశించాను

వచ్చారా అంటూ నన్ను ఆమె పడక గదిలోనికి తీసుకువెళ్ళి 'యిప్పుడేవస్తా అని వెళ్ళింది

వీధి తలుపువేసిన చప్పుడు నాలోని అనుమానాల్ని బలపరుస్తోంది

చరచరావచ్చి నన్ను కౌగలించుకొంది నేను విద లించుకొని చూడండీ యీ దొంగబ్రతుకు నా కిష్టం లేదు అన్నాను

మరి నన్నేంచెయ్యమన్నారు ? అసలు నన్ను ప్రేమించగలరా ?

ప్రేమ దానంతట అది కలగాలి మీరంటే నాకు ఆకర్షణమాత్రంవుంది కాని దాన్ని ప్రేమ అనలేను

'అయితే యింక మీకు అభ్యంతరందేనికి ?

ఇలా మీభర్త చాటున కుళ్ళుబ్రతుకు బ్రతకడం నీచం

మరేంచెయ్యాలి ? పోనీ మనం యెక్కడికన్నా లేచి పోదామా ?

'నాకు డబ్బులేదు నిన్ను పోషించలేను'

'నాదగ్గర నగలున్నాయి

ఇంతలో వీధితలుపు తట్టినశబ్దం రత్నం రత్నం " అని పిలిచిన ఎలుగు వినబడ్డాయి

అయ్యో నాభర్త వచ్చారండీ ఎల్లాగ ? ఆ మంచం క్రింద దూరుదురూ అని ఆమె వెళ్ళింది

నేనక్కడే నిలుచున్నాను ఆమె భర్త వచ్చాడు నన్ను చురచురా చూచి "ఓహో మీరా ? సంసారుల్ని పాడుచేస్తున్నారా అన్నాడు కోపంతో

నేను పాడుచెయ్యడంలేదు మీ సంసారాల్ని మీరే పాడుచేసుకుంటున్నారు

'ముందు బయటకువదండి మర్యాదగా'

రత్నం అడ్డువచ్చి అంది "ఆయన్ని నేనే పిలచాను



732

కారణం మీప్రవర్తనే మీకులేని ఆత్మాభిమానం ఆయన కుంది ఆయన్ని చెడ్డవాడంటారేగాని విషమపరిస్థితుల్లో ఆయన యెంత విశాలహృదయంతో ప్రవర్తిస్తారు

"అయితే మీరిద్దరూ అవినీతిసంబంధం కలిగిలేరూ

ఈపాటికి ఉండవలసినదే కాని ఆయన మీలాగ కుళ్ళుబ్రతుక బ్రతకడాని కిష్టపడలేదు

'పోనీ అయిందేదో అయిపోయింది ఇకనుండీ మవ్వే నా దిక్కు యెందుచేతనంటే ఆ ఎల్ల నన్ను విడిచిపెట్టవలసివచ్చింది అవును పెళ్ళిచేసుకోడానికి ధైర్యంచాలని నన్ను విడిచిపెట్టి పెద్దలు నిర్ణయించిన వేరే ఒకణ్ణి పెళ్ళిచేసుకొంది

మరి నేను వెళ్తా అన్నాను

కాని చూడండీ మీరీసంగతి యెవరికీ చెప్పకండి అప్రతిష్ట।

నేను మాటాడకుండా నా గదికి వచ్చాను ఈ సంఘటన యెవరికీ తెలియదు తెలిస్తే నేను ఆమెను పాడు చేశానని అంటారు మరి నేను చెడ్డవాణ్ణికమా।


**Phone 4106**

## M. A. ETHIRAJULU NAIDU

ALUMINIUM BRASS & IRONWARE MANUFACTURER

**7-4, Evening Bazaar Park Town, Madras**

## SUN BRAND & CROWN BRAND



Aluminium, Brass Copper, Staybrite Steel Utensils and MAEN Brand Alumiuium Casting and Hand Made Utensils

**Can be had in Wholesale and Retail**